ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.03.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల దేశంలోని రైతుల ఆదాయం గణనీయంగా పెరిగిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాల కార్యక్రమాలను చేపట్టిందని కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.

3. దేశంలో GLP-1 బరువు తగ్గించే మందులను అనధికారికంగా అమ్మినా, వాటిని ప్రచారం చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని వైద్య, ఆరోగ్య మంత్రిత్వ శాఖ హెచ్చరించింది.

4. ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

**NT. PM-SUMMIT**

పశ్చిమాసియాలో గత నెల రోజుల నుండి అస్థిరత కొనసాగుతున్నా, భారత్ అభివృద్ధిలో ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సంబంధాలను బలోపేతం చేయడంలో, నిర్ణయాలు తీసుకోవడంలో, సంక్షోభ నిర్వహణలో భారత్ తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని అన్నారు. భారత్ సవాళ్ల నుంచి తప్పించుకోదని, నేరుగా

ఎదుర్కొంటుందని మోదీ చెప్పారు.

## S/B- PM MODI

యుద్ధ పరిస్థితుల్లో భారత్ విధానం, వ్యూహం, సామర్థ్యాన్ని చూసి ప్రపంచం ఆశ్చర్యపోతోందని ప్రధానమంత్రి చెప్పారు. గల్ఫ్ నుండి గ్లోబల్ వెస్ట్ వరకు, గ్లోబల్ సౌత్ నుండి పొరుగు దేశాల వరకు, భారత్ అందరికీ అత్యంత విశ్వసనీయ భాగస్వామి అని పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజల సమిష్టి కృషితో, ప్రతి సంక్షోభాన్ని ఎదుర్కొంటూ దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఇంధనం, ఎరువులు, నిత్యావసర వస్తువులు ఏవైనా సరే—తమ ప్రజలు కనీస ఇబ్బందులు పడకుండా దేశం నిరంతరం కృషి చేస్తోందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

NSD

## PARLIAMENT TODAY

లోక్‌సభలో ఈరోజు 2026 ఆర్థిక బిల్లుపై చర్చ కొనసాగుతుంది. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్రతిపాదనల అమలుకు ఈ బిల్లు ఉద్దేశించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అలాగే సామాజిక న్యాయం, సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ - 2019 ట్రాన్స్ జెండర్ హక్కుల రక్షణ చట్టం, సవరణ బిల్లును ప్రవేశపెడతారు. రాజ్యసభలో ఈరోజు 2026 అప్రోప్రియేషన్ బిల్లుపై తదుపరి చర్చ జరుగుతుంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన ఖర్చుల కోసం భారత ఏకీకృత నిధి నుండి నిర్దిష్ట మొత్తాలను కేటాయింపులు, చెల్లింపులకు అధికారం ఇవ్వడం ఈ బిల్లు ముఖ్య ఉద్దేశ్యం. చర్చ ముగిసిన తర్వాత ఈ చట్టాన్ని తిరిగి లోక్‌సభకు పంపుతారు. దిగువ సభ గత వారమే ఈ బిల్లును ఆమోదించింది.

NSD

## NITIN GADKARI-NHAI

2014 నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాల కార్యక్రమాలను చేపట్టిందని కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

తెలిపారు. ఈరోజు ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్ లో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేసిన 'రాజ్‌మార్గ్ ఇన్‌ఫ్రా ఇన్వెస్ట్ మెంట్ ట్రస్ట్' తొలి పబ్లిక్ ఇష్యూను ప్రారంభించారు. ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాన్య ప్రజల ప్రయోజనం కోసం ప్రభుత్వ ఆస్తుల వికేంద్రీకరణ, నగదుగా మార్చడంపై ప్రభుత్వం విశ్వాసం ఉంచుతుందని పేర్కొన్నారు. మొదటి విడత పాలనలో సుమారు 3 లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను లాభదాయకంగా మార్చామని, పెట్టుబడిదారులకు వారి పెట్టుబడులను విజయవంతంగా తిరిగి ఇచ్చామని గుర్తు చేశారు.

NSD

**WORLD TB DAY**

ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. క్షయవ్యాధి వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక పరిణామాలపై అవగాహన పెంచేందుకు, ఈ మహమ్మారిని అంతం చేయడానికి ఈరోజును పాటిస్తారు. 1882లో డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయవ్యాధికి కారణమయ్యే బ్యాక్టీరియాను కనుగొన్న వార్షికోత్సవం జ్ఞాపకార్థం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన సందేశంలో.. క్షయవ్యాధి ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందని పేర్కొన్నారు. 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' ద్వారా వ్యాధిని ముందుగా గుర్తించడం, చికిత్స అందించడం, పోషకాహారాలను అందించడం, రోగుల సంరక్షణలో పురోగతి సాధించినట్లు తెలిపారు. అవును! మనం క్షయవ్యాధిని అంతం చేయగలము అనే ఇతివృత్తంతో ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

NSD

**LS-FARMER INCOME**

కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల దేశంలోని రైతుల ఆదాయం గణనీయంగా పెరిగిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఈరోజు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిచ్చారు. రైతుల ఆదాయం కేవలం రెట్టింపు అవ్వడమే కాకుండా, అనేక సందర్భాల్లో మూడు రెట్లు, మరికొన్ని

చోట్ల ఏకంగా ఎనిమిది రెట్లు వరకు పెరిగిందని పేర్కొన్నారు. గతంలో కేవలం 19 వేల 306 కోట్ల రూపాయలుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్‌ను ప్రస్తుతం ఒక లక్షా 30 వేల కోట్ల రూపాయలకు పైగా పెంచినట్లు మంత్రి వెల్లడించారు. 2014 నుండి దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 44 శాతం పెరిగిందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**బైట్ ... శివరాజ్ సింగ్ చౌహాన్**

అలాగే, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు ఏటా ఆరు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

NSD

**RAJNATH- RAISING DAY**

అస్సాం రైఫిల్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ దళంలోని అధికారులకు, జవాన్లకు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ సరిహద్దు ప్రాంతాలను రక్షించడంలో, దేశ భద్రతా వ్యవస్థలో అస్సాం రైఫిల్స్ కీలక పాత్ర పోషిస్తోందని సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు. ముఖ్యంగా దేశంలోని ఈశాన్య ప్రాంత భద్రతను నిర్ధారించడంలో ఈ దళం ప్రదర్శిస్తున్న అంకితభావాన్ని ప్రశంసించారు. వారి సేవలు అత్యంత అభినందనీయమని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

NSD

**MoHFW- WEIGHT LOSS DRUGS**

భారత్ లో GLP-1 బరువు తగ్గించే మందుల అనధికారిక విక్రయాలు, ప్రచారాలపై భారత ఔషధ నియంత్రణ మండలి నిఘాను తీవ్రతరం చేసింది. రిటైల్ ఫార్మసీలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, హోల్ సెలర్లు, వెల్‌నెస్ క్లినిక్‌ల ద్వారా అనేక జెనరిక్ వెరియంట్లు మార్కెట్లోకి వస్తుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. వైద్య పర్యవేక్షణ లేకుండా ఈ మందులను వాడటం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. ఈ పరిస్థితిని

అరికట్టడానికి రాష్ట్ర నియంత్రణ సంస్థలతో కలిసి డ్రగ్స్ కంట్రోలర్ వరుస చర్యలు చేపట్టింది. నిబంధనలు ఉల్లంఘించే వారిపై లైసెన్సుల రద్దు, జరిమానాలు, ప్రాసిక్యూషన్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ప్రజలు ఇటువంటి మందులను వైద్యుల సలహా మేరకే వాడాలని కేంద్రం సూచించింది.

NSD

**INDIAN EMBASSY - QATAR ADVISORY**

ఈనెల 20 నుండి 22వ తేదీల మధ్య ఖతార్ ఎయిర్‌వేస్ భారత్‌కు 25 విమానాలను నడిపిందని దోహాలోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. వీటి ద్వారా సుమారు 7 వేల 750 మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. ప్రయాణికులు తమ టిక్కెట్లను ఖతార్ ఎయిర్‌వేస్ వెబ్‌సైట్, యాప్ లేదా ట్రావెల్ ఏజెంట్ల ద్వారా బుక్ చేసుకోవచ్చని రాయబార కార్యాలయం సూచించింది. ఖతార్ అధికారులు జారీ చేసే భద్రతా మార్గదర్శకాలను పాటించాలని, పని ప్రదేశాల్లో భద్రతా బృందాల సూచనలను అనుసరించడం వల్ల భవనాల లోపల సురక్షితంగా ఉండవచ్చని రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.

NSD

## GOVT-EXPORTERS

పశ్చిమాసియాలో నెలకొన్న వాణిజ్యపరమైన సమస్యల దృష్ట్యా, భారత ప్రభుత్వం ఎగుమతిదారులకు భారీ ఊరటనిచ్చింది. ఎగుమతి చేసిన ఉత్పత్తులపై సుంకాలు, పన్నుల మినహాయింపు పథకం కింద అర్హత కలిగిన ఉత్పత్తులకు పాత రేట్లు  నిన్నటి నుండి అమలులోకి వచ్చేలా ప్రభుత్వం పునరుద్ధరించింది. గతంలో ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తూ, ఈ ఏడాది ఫిబ్రవరి 22 నుండి అమలులో ఉన్న రేట్లనే తిరిగి వర్తింపజేస్తున్నట్లు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. గల్ఫ్, పశ్చిమాసియా సముద్ర మార్గాల్లో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల భారతీయ ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న అధిక రవాణా ఖర్చులు, యుద్ధ సంబంధిత వాణిజ్య నష్టాలను తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది.

NSD

**VAISHNO DEVI PILGRIMS**

జమ్మూ కాశ్మీర్ లోని శ్రీ మాతా వైష్ణో దేవి క్షేత్రం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోతోంది. ఉత్సవాలు ప్రారంభమైన మొదటి ఆరు రోజుల్లోనే 2 లక్షల మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ భారీగా ఉన్నప్పటికీ, యాత్ర ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగుతోంది. కత్రాలోని బేస్ క్యాంప్, భవన్‌కు వెళ్లే మార్గం పగలు, రాత్రి తేడా లేకుండా భక్తులతో రద్దీగా కనిపిస్తోంది. భక్తుల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని షైన్ బోర్డు పటిష్టమైన చర్యలు చేపట్టింది. యాత్ర మార్గంలో రాకపోకలు సాఫీగా సాగేందుకు భక్తులు అధికారులకు సహకరించాలని, మార్గదర్శకాలను పాటించాలని అధికారులు కోరారు. రాబోయే రోజుల్లో భక్తుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

NSD

**TRUMP - IRAN**

ఇరాన్‌లోని ఇంధన, విద్యుత్ లక్ష్యాలపై దాడులను తాత్కాలికంగా వాయిదా వేయాలని యుద్ధ విభాగాన్ని ఆదేశించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గత రెండు రోజులుగా అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన ప్రాథమిక చర్చల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైట్ హౌస్‌లో పేర్కొన్నారు. ఇరాన్‌తో చర్చలు జరిగాయని, ఇరాన్ ఎప్పటికీ అణు ఆయుధాన్ని పొందకుండా అమెరికా నిర్ధారిస్తుందని ట్రంప్ స్పష్టం చేశారు. మరోవైపు, వాషింగ్టన్‌తో చర్చల అంశాన్ని టెహ్రాన్ తిరస్కరించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. ఇరుపక్షాల మధ్య ప్రస్తుతం ఎటువంటి ప్రత్యక్ష చర్చలు జరగడం లేదని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తోసిపుచ్చింది.

NSD

**LEH - INDUS RIVER PROJECT**

ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా నిన్న లేహ్ సమీపంలో సింధు నదీ గ్రీన్ కారిడార్ పర్యావరణ పునరుద్ధరణ ప్రాజెక్టును ప్రారంభించారు. ప్రజల భాగస్వామ్యంతో పచ్చదనాన్ని పెంచడం, ఈ ప్రాంత పర్యావరణాన్ని కాపాడటం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ గవర్నర్ మాట్లాడుతూ... ఇది శీతల ఎడారి ప్రాంతంలోని నదీ తీరాలను పునరుద్ధరించే ప్రయత్నమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో భూసార క్షీణతను అరికట్టడానికి మన దేశం చూపుతున్న అంకితభావాన్ని ఈ ప్రాజెక్టు ప్రతిబింబిస్తుందని స్పష్టం చేశారు.

NSD

**SUDHA : SAPNA DP-I 24.03.2026**

**NITIN GADKARI-NHAI**

Union Minister for Road Transport and Highways Nitin Gadkari has said that in a democratic system, for the benefit of common people, the government believed in the decentralisation and monetisation of public assets. Gadkari today launched the NHAI-sponsored Raajmarg Infra Investment Trust, which was listed on the BSE and received a strong response from investors. The maiden public issue of the National Highways Authority of India (NHAI)-sponsored Raajmarg Infra Investment Trust (RIIT) was listed on the Bombay Stock Exchange (BSE) today on March 24, 2026.

The listing ceremony was held in the presence of Union Minister for Road Transport and Highways Nitin Gadkari, along with senior officials from the Ministry of Road Transport and Highways (MoRTH) and NHAI.

Addressing the event, Union Minister for Road Transport and Highways Nitin Gadkari further said that since 2014, under the leadership of Prime Minister Narendra Modi, the government had undertaken several major infrastructure initiatives. He noted that during the government's first tenure, nearly ₹3 lakh crore worth of stressed and non-performing infrastructure projects were turned profitable, and investments were successfully returned to investors.

Gadkari said that the situation had significantly improved now, as the government ensured that all necessary clearances from different ministries were obtained in advance, thereby reducing risks associated with such projects. The minister also acknowledged that there had initially been skepticism about launching the initiative, but the strong response from investors had boosted the government's confidence. Gadkari further said that

the government possessed a large pool of infrastructure assets and, if utilised effectively, investments of up to ₹8 lakh crore could be mobilised for infrastructure development, which would significantly boost the country's economy.

The RIIT IPO received an overwhelming response from investors and was oversubscribed nearly 14 times, witnessing participation from a wide range of investor categories. The strong subscription reflected growing investor confidence in India's growth story, the strength of its financial markets, and the Government of India's transparent and reform-oriented asset monetisation programme. The NHAI-sponsored Raajmarg Infra Investment Trust has been designed to unlock the value of operational National Highway assets while providing a high-quality, long-term investment opportunity, particularly for retail and domestic investors. The initiative is considered a significant step towards broadening public participation in the National Highways sector and further strengthening the country's infrastructure financing ecosystem.

**<><>BHAVANA GOKHALE/MUMBAI/MAIL/1209 HRS**

**SUDHA : SAPNA DPP 24.03.2026**

**LS-FARMER INCOME**

Union Agriculture Minister Shivraj Singh Chouhan has said the income of farmers in the country has increased significantly due to the sustained efforts taken by the Central government. Replying to supplementaries during Question Hour in the Lok Sabha today, Mr Chouhan said, incomes of the farmers have not only doubled, but in several cases have tripled and even increased up to eight times. He said, the agriculture budget, which was only about 19 thousand 306 crore rupees, has now been increased to more than one lakh 30 thousand crore rupees. He said that the food grain production in the country has increased by 44 per cent since 2014.

**(Byte - Shivraj Singh Chouhan)**

The Minister said that under the Pradhan Mantri Kisan Samman Nidhi, farmers are provided a financial assistance of six thousand rupees per year directly into their bank accounts.

**<><>DIPENDRA/ANAND/1142**

**TRIPTI MP-I 24.03.2026**

**PARLIAMENT TODAY**

In Lok Sabha today, the discussion on The Finance Bill, 2026 will resume. The bill seeks to give effect to the financial proposals of the Central Government for the financial year 2026-2027. Union Finance Minister Nirmala Sitharaman had moved the bill in the House yesterday. Social Justice and Empowerment Minister Dr Virendra Kumar to move the Transgender Persons (Protection of Rights) Act, 2019 bill. The bill seeks to amend the Transgender Persons (Protection of Rights) Act, 2019. In the Rajya Sabha today, the house will take up The Appropriation (No. 2) Bill, 2026 for further discussion. It seeks to authorize payment and appropriation of certain sums from and out of the Consolidated Fund of India for the services of the financial year 2026-27. After the discussion, the legislation will be returned to the Lok Sabha. The Lower House passed the legislation last week.

**<><>SAUMYA/0733**

**TRIPTI MP-I 24.03.2026**

**WORLD TB DAY**

Today is World Tuberculosis Day. The day is observed on 24th March every year to raise awareness about the devastating health, social and economic consequences of Tuberculosis (TB) and to step up efforts to end the global epidemic. The day is observed to commemorate the anniversary of Dr. Robert Koch's discovery of the TB bacteria in 1882. President Droupadi Murmu in her message said that Tuberculosis continues to pose a significant public health challenge, affecting millions of lives across the world. President Murmu noted that the TB Mukt Bharat Abhiyan has made a remarkable progress in expanding early diagnosis, ensuring free treatment, strengthening nutritional support and improving patient care. The president added that this progress underscores the shared determination and the strength of the National TB Elimination Programme. She urged all stakeholders to work together with collective resolve to end tuberculosis once and for all. This year's theme is "Yes! We Can End TB. The theme offers an opportunity to reflect on ongoing efforts and encourage stronger commitment at local, national and international levels to end TB, by combating the growing threat of drug-resistant TB.

**<><>SAUMYA/0755**

**TRIPTI :: JAIRAJ MP-I 24.03.2026**

**LEH - INDUS RIVER PROJECT**

In Ladakh, Lieutenant Governor Vinai Kumar Saxena has launched the

Indus River Green Corridor eco-restoration project near Leh yesterday, marking World Forest Day. The initiative aims to boost green cover and restore ecology through community participation. Around one thousand saplings of indigenous species were planted, with parallel plantation drives underway across Leh. The Lieutenant Governor said the project is a unique cold desert riverbank restoration effort and reaffirmed India's commitment to combating land degradation under Prime Minister Narendra Modi.

**YANGCHAN DOLMA/LEH /MAIL/0729**

**TRIPTI MP I 24.03.26**

**INDIAN EMBASSY - QATAR ADVISORY**

The Indian Embassy in Doha informed that Qatar Airways operated twenty-five flights to India between the 20th and 22nd of this month, carrying around seven thousand seven hundred and fifty Indian nationals. As advised by Qatar Airways earlier, flight ticket bookings can be made through Qatar Airways website, App or through travel agents. The advisory issued by the Embassy urged the Indian community to closely follow and abide by the guidelines and advisories issued by the authorities in Qatar. It said that the local authorities have emphasised that adhering to the instructions of competent authorities, and the security and safety teams in workplaces, enhances safe behaviour inside buildings. In view of the decision to gradually resume physical classes in educational institutions, the Indian Embassy requested to adhere to guidelines on emergency response procedures, including shelter-in-place measures within educational facilities. The Embassy also informed that the Ambassador met with a group of parents representing Indian students who are scheduled to appear for the JEE and NEET examinations. It said that it is in close coordination with the National Testing Agency in India and will keep all concerned inform about further developments and updates. The Embassy continues to operate its Control Room along with helplines, email and WhatsApp services to address queries and concerns of the Indian community members.

**TRIPTI :: JAIRAJ MP-I 24.03.2026**

**GOVT-EXPORTERS**

Government has restored the rates and value caps under the Remission of Duties and Taxes on Exported Products-RoDTEP Scheme for all eligible export products with effect from yesterday. In a statement, the Ministry of

Commerce and Industry said, this move has been made to support Exporters amid West Asia trade disruptions. It said that the restored rates shall be those that came into force from 22nd February this year, thereby withdrawing the earlier restriction of 50 percent. This step is intended to provide timely support to Indian exporters facing elevated freight costs and war-related trade risks arising from disruptions in the Gulf and the wider West Asia maritime corridor. The Ministry also said that the decision reflects the Government's continued commitment to ensuring a stable, responsive, and supportive policy environment for exporters, while sustaining India's export competitiveness in a challenging global environment.

**TRIPTI DP I 24.03.26**

**RAJNATH- RAISING DAY**

Defence Minister Rajnath Singh has extended his greetings to all the ranks of the Assam Rifles on the occasion of their Raising Day. In a social media post, the Defence Minister said, the force has played a vital role in the country's security apparatus by safeguarding border areas. He lauded their unwavering commitment to ensuring the security of the North-Eastern part of the country and described their service as highly commendable.

**<><>SAUMYA/BHANU/1001**

**TRIPTI::SAPNA DP-I 24.03.2026**

**VAISHNO DEVI PILGRIMS**

In Jammu and Kashmir the holy shrine of Shri Mata Vaishno Devi is witnessing a massive surge in pilgrim footfall during the ongoing Navratri festival, with more than 2 lakh devotees having paid obeisance in the first six days. Our Correspondent reports, yatra is proceeding smoothly despite the heavy rush. The base camp at Katra and the track leading to the Bhawan remain crowded throughout the day and night. The Shrine Board has strengthened facilities including security, crowd management, sanitation, and medical services to ensure a safe and comfortable pilgrimage for all visitors. Additional staff and security personnel have been deployed to handle the increased rush. The authorities have urged devotees to follow guidelines and cooperate with officials to ensure smooth movement along the yatra route. The number of pilgrims expected to increase in the coming days.

**<><> N.GULSHAN RAINA/JAMMU/MAIL/1006**

**SUDHA DP-I 24.03.2026**

**MoHFW- WEIGHT LOSS DRUGS**

The Drugs Controller of India has intensified regulatory surveillance against unauthorized sale and promotion of GLP-1 based Weight Loss Drugs. The move comes amid growing concerns over the increasing availability of multiple generic variants of these drugs in the Indian market, through retail pharmacies, online platforms, wholesalers, and wellness clinics. The Ministry of Health and Family Welfare said that these drugs, when used without proper medical supervision, may lead to serious adverse effects and related health risks. Taking cognizance of the situation, India's Drugs Controller, in collaboration with State Regulators, has initiated a series of targeted actions to curb possible malpractices across the pharmaceutical supply chain and prevent unauthorized sales and use. The Ministry noted that an advisory was issued on the 10th of this month, directing manufacturers to avoid surrogate advertisements and any form of indirect promotion that could mislead consumers or encourage off-label usage. It added that regulatory surveillance will continue to be intensified in the coming weeks and non-compliances will be dealt strictly with actions including cancellation of licenses, penalties, and prosecution under applicable laws.

The Health Ministry advised the citizens to use such medications only under the guidance of qualified medical practitioners. The Ministry said, the drug has been approved in the country with condition of prescription by Endocrinologists and Internal Medicine Specialist and for some indications by Cardiologists only.

**<><><> VISHNU/1111 HRS**